నమస్తే తెలంగాణ

తెలంగాణ జైత్రయాత్ర 2023

## డటీజ్ తెలంగాణ

2004–14 కాంగ్రెస్ పదేండ్ల పాలనలో తెలంగాణ ప్రాజెక్టులపై ఉమ్మడి సర్కారు రూ. 38 వేల కోట్లు ఖర్చు చేస్తే, 2014–21 వరకు ఏడేండ్లలో ప్రాజెక్టులపై తెలంగాణ ప్రభుత్వం పెట్టిన వ్యయం రూ. 1.69 లక్షల కోట్లు (పెరుగుదల 345 శాతం) ఉన్నది. ప్రాజెక్టులపై తెలంగాణ సర్కారుపెట్టిన ఖర్చు.. ఏడు ఈశాన్యరాష్ట్రాల మొత్తం బడ్జెట్‌కు సమానం.



సంక్షేమం

ఆదివాసీలు, గిరిజనుల భూములను వ్యవసాయానికి అనువైనవిగా మార్చేందుకు తీసుకొచ్చిందే 'సీఎం గిరి వికాస పథకం'. దాదాపు పది జిల్లాలకు చెందిన 19,698 మంది భూముల్లో బోర్లు వేశారు. ఈ పథకం కోసం రూ.155 కోట్లు కేటాయించారు. ఈ పథకం ద్వారా 54,793 ఎకరాల్లో ఏటా రెండు పంటలు పండుతున్నాయి.

సీఎం గిరివికాస పథకం

పథకం ప్రారంభం **2018**

సాగులోకి వచ్చిన భూమి **54,793** ఎకరాలు

వ్యయం రూ.**155** కోట్లు

## మనమే నెంబర్ 1



# చదువుకు అండగా.. వసతులు మెండుగా!

**ప్రభుత్వ పాఠశాలల్లో పెరుగుతున్న హాజరు శాతం**

*తెలంగాణ రాష్ట్రం అమలుచేస్తున్న గురుకుల విద్య ఇప్పుడు దేశానికే రోల్‌మాడల్‌గా మారింది. ఉన్నతవిద్యలో తెలంగాణ రాష్ట్ర పనితీరు మెరుగ్గా ఉన్నది. జాతీయ సగటు లక్షమంది విద్యార్థులకు 28 కాలేజీలే ఉండగా, రాష్ట్ర సగటు 50 కాలేజీలు. ఇది జాతీయ సగటుకు దాదాపు రెట్టింపు! ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాల అమలుతో విద్యార్థులకు బలవర్ధక ఆహారాన్ని అందిస్తున్నది.*

**9 ఏండ్లలో గురుకులాల్లో మార్పు**

| 2014 | 2023 | పెరుగుదల |
|---|---|---|
| 298 గురుకులాలు | 1,002 గురుకులాలు | 236 శాతం |

**విశేషం**

రాష్ట్ర బడ్జెట్‌లో 7.4 శాతం నిధులను విద్యకే కేటాయిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే. ఈ ఏడాది రూ. 11,693 కోట్లు కేటాయించగా, సగటున ఒక్కో విద్యార్థిపై రూ. 50,238 ఖర్చు చేస్తున్నది.


**2014-2022 వరకు గురుకుల ప్రతిభా కళాశాలల ఫలితాలు**

| క్యాటగిరీల వారీగా అడ్మిషన్లు | ఎస్సీ | ఎస్టీ | బీసీ | మొత్తం |
|---|---|---|---|---|
| ఐఐటీ | 213 | 265 | 114 | 592 |
| నిట్ | 322 | 300 | 116 | 738 |
| ట్రిపుల్ ఐటీ, జీఎఫ్‌టీఐ | 60 | 74 | 53 | 187 |
| ఎంబీబీఎస్ | 652 | 190 | 88 | 930 |
| బీడీఎస్ | 88 | - | 345 | 433 |
| సెంట్రల్ వర్సిటీ, ఇతర ప్రవేశాలు | 958 | 478 | 1,134 | 2,570 |
| మొత్తం | 2,293 | 1,307 | 1,850 | 5,450 |

# దక్షిణాది ఆశాకిరణం

## కేసీఆర్ ఒక్కడే

- దక్షిణాదికి దశాబ్దాలుగా అన్యాయం
- లోక్‌సభ సీట్ల పెంపులో అన్యాయాన్ని అడ్డుకోవాలె
- ఢిల్లీని సవాల్ చేసే కేసీఆర్ గెలవాలె
- సలాం కొట్టే బానిసల్ని ఓడించాలె



విశాల దృక్పథం, బహుళ ప్రయోజనాలు, జాతీయ భావాలనే ముద్దు మాటల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేందుకు మరోసారి రంగం సిద్ధం చేస్తున్నాయి. ఇప్పుడు మనకో రక్షకుడు కావాలి. దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న మోసాన్ని బహిర్గతం చేసేందుకు బలమైన అధినాయకుడు కావాలి. ఢిల్లీ పాలకుల్ని సవాల్ చేస్తున్న కేసీఆర్ దేశ రాజకీయాల్లో దక్షిణాది ఆశాకిరణం. అభివృద్ధిలో తెలంగాణను పంజాబ్, హర్యానా సరసన నిలిపిన ఘనమైన పాలకుడు మళ్లీ గెలవాలి. లోక్‌సభ స్థానాల సంఖ్య పెంపులో దక్షిణాదికి ప్రాధాన్యత ఉండాలంటే, కేంద్ర ప్రభుత్వ నిధుల కేటాయింపుల్లో దక్షిణాదికి, చిన్న రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదురించాలంటే, ఢిల్లీ పాలకుల్ని నిలదీయాలంటే కేసీఆర్ లాంటి లీడర్ కావాలి.


**వచ్చే** పదేళ్లలో.. జనాభా లెక్కల తర్వాత లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్యను పెంచుతారు. ఇదే జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభలో ఉత్తరాది రాష్ట్రాల ప్రాతినిధ్యం పెరుగుతుందని కార్నిజి ఓ నివేదికలో పేర్కొన్నది. ఇది ఆందోళన కలిగించే ప్రమాదం. మన వాణిని బలంగా వినిపించి, దక్షిణాదికి న్యాయం జరగాలంటే కేసీఆర్ రాజకీయాలకు మనం మద్దతుగా నిలవాలి. ఆయనే నేటి దక్షిణాదికి ఆశాకిరణంలా ఉన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత స్టాలిన్ అనేక కారణాల వల్ల తమిళనాడుకు పరిమితమవుతున్నాడు. దేశ రాజకీయాల్లో వామపక్షాలు బలహీనంగా ఉన్నాయి. కాబట్టి కేరళ ఢిల్లీని గెలిచే అవకాశమే లేదు. ఆంధ్రప్రదేశ్ నేతలకు ఆ ఆశలే లేవు. అన్యాయం జరుగుతుందన్న ఆవేశమూ లేదు. ఇక.. కర్ణాటకలో చూస్తే, జాతీయ పార్టీల మధ్యనే అధికార మార్పిడి జరుగుతున్నది. ఢిల్లీ తానా అంటే బెంగళూరు తందానా అంటుంది. మన వాణిని వినిపించే, మన హక్కుల్ని రక్షించే వాళ్లెవరైనా ఉన్నారా? అంటే తెలంగాణ సీఎం కేసీఆర్ ఒక్కరే కనిపిస్తున్నారు. ఇంట గెలిచి రచ్చ గెలువాలన్నట్టు రెండు పర్యాయాలు తెలంగాణకు ముఖ్యమంత్రిగా పనిచేసి తెలంగాణను ఆర్థిక, సామాజిక ప్రగతిలో అగ్రస్థానంలో నిలబెట్టారు. ఇది కేసీఆర్ చెప్పుకుంటున్నది కాదు. కేంద్ర ప్రభుత్వమే చెప్పిన ప్రోగ్రెస్ అది. దేశంలో ఆర్థిక ప్రగతికి మరో పేరుగా చెప్పుకునే పంజాబ్, హర్యానా రాష్ట్రాల సరసన తెలంగాణ చేరింది. ఆ వేగంతోనే కేసీఆర్ దేశాన్ని బాగు చేయాలని దేశ రాజకీయాల్లోకి విస్తరించాలనుకున్నారు.

ఢిల్లీ పాలకులను ఎదుర్కోగల సాహసి కేసీఆర్ ఒక్కడే అని అందరికీ తెలిసిపోయింది. ఇటీవలనే మహారాష్ట్రలో సత్తా చాటిన కేసీఆర్‌ని తెలంగాణ ప్రజలు మరోసారి దీవించాలి. తెలంగాణ శాసన సభకు జరుగుతున్న ఎన్నికల్లో పోటీపడే రెండు జాతీయ పార్టీలకు చెందిన నేతలు ఢిల్లీ తాయిలాలకు ఆశపడి తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెడతారు. వాళ్లను నమ్మితే..ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయాలే పునరావృతమవుతాయి. మరుగుజ్జు నాయకత్వాలను తరిమికొట్టాల్సిన తరుణం ఆసన్నమైంది. కరువుకు తావులేకుండా సమృద్ధిగా పంటలు పండిస్తున్న రైతులు ఆలోచించాలి. కేసీఆర్‌ను, బీఆర్‌ఎస్ నాయకత్వాన్ని పటిష్టం చేయడం ద్వారా దక్షిణాది రాష్ట్రాలను ఢిల్లీ కుట్రల నుంచి కాపాడుకునే గురుతర బాధ్యత తెలంగాణలోని విజ్ఞులైన ఓటర్లపైనే ఉన్నది. కేసీఆర్‌కు మూడో సారి పట్టం కట్టి తెలంగాణ మాడల్‌కు జై కొట్టాలి. దేశ రాజకీయాల్లో మార్పునకు శ్రీకారం చుట్టాలి.

... కేవీఎస్ ఇంద్ర

## సోషల్ యాంగిల్

### హామీలకు ఆగం కావద్దు



ఆశపెట్టే పథకాలు.. అమలుకాని హామీలు
మోసపోయి ఓటేస్తే.. చెవిలోన కమలాలు

నరంలేని నాలుకలు.. పనికిరాని యాత్రలు
అదమరిచి ఓటేస్తే.. ఐదేళ్లు 'చెయ్యి'స్తరు

ప్రాజెక్టులు.. పరిశ్రమలు..అభివృద్ధికి చిహ్నాలు
సారుకు మాటియ్యి.. కారుకు ఓటెయ్యి.

-ఏ శ్రీరామ్

### ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం



అవతలి వ్యక్తి పక్క రాష్ట్రపోడయినా..
గుజరాతోడైనా తెలంగాణపై విషం కక్కుతడు,
ఆగం చేయడానికి కుట్రలు చేస్తడు..
మన కోసం కొట్లాడిన నాయకత్వాన్ని..
మన అస్తిత్వాన్ని కాపాడిన
నాయకుణ్ణి మనమే అకారణంగా విమర్శిస్తున్నాం.
అవకాశవాదులకు ఆయుధాలుగా మారుతున్నాం.

-సత్యప్రసాద్, పెద్దపల్లి

*సింగరేణి సిగలో విరజిమ్మిన సెగలు తెలంగాణ ఉద్యమ వేడిని పెంచాయి. తొడలు విరిచి గనులు తొలిచే కార్మికులంతా ముక్తకంఠంతో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ఎలుగెత్తి చాటారు. తెలంగాణ ఏర్పాటయ్యాక బొగ్గుబాయిలో యేటా సంబురాలే. యేటికేడూ రెట్టించిన బోనసులే! కొత్తగూడెం పరిధిలోని సింగరేణితోపాటు నియోజకవర్గంలోని పల్లెలన్నీ అభివృద్ధితోపాటు సంక్షేమాన్నీ బోనస్‌గా అందుకుంటున్నాయి.*

# బొగ్గు బాయి | సంక్షేమానికి గీటురాయి

**బీఆర్‌ఎస్ హయాంలో కొత్తగూడేనికి మహర్దశ.. అభివృద్ధి పథంలో నడిపించిన ఎమ్మెల్యే 'వనమా'**



అత్యాధునిక వసతులతో నిర్మించిన సమీకృత కలెక్టరేట్ భవనం

**కొత్తగూడెం నియోజకవర్గం 1978లో ఆవిర్భవించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తొలిసారిగా 2014లో టీఆర్‌ఎస్ గులాబీ జెండా ఎగిరింది. కొత్తగూడెం నియోజకవర్గ టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేగా జలగం వెంకటరావు విజయఢంకా మోగించి చరిత్రను తిరగరాశారు. 2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన వనమా వెంకటేశ్వరరావు, అప్పటి టీఆర్‌ఎస్ అభ్యర్థి జలగం వెంకటరావుపై విజయం సాధించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధిని చూసి వనమా వెంకటేశ్వరరావు టీఆర్‌ఎస్‌లో చేరారు.**

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నాలుగేండ్లలో నియోజకవర్గ రూపురేఖలు మార్చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పాటైన తర్వాత ప్రభుత్వం కొత్త కలెక్టరేట్ భవనాన్ని నిర్మించింది. ముర్రేడు వాగు రిటెయినింగ్ వాల్‌కు రూ.36 కోట్ల నిధులు మంజూరు చేయించారు. పాల్వంచ దవాఖానను 50 నుంచి 100 పడకలకు అప్‌గ్రేడ్ చేశారు. రూ. 3 వేల కోట్లతో రహదారులు, డ్రెయిన్‌లు, చెక్‌డ్యాంలు, సెంట్రల్ లైటింగ్, మున్సిపాలిటీల్లో డివైడర్లు నిర్మించారు. కొత్త గ్రామపంచాయతీలకు భవనాలతో పాటు మున్సిపల్ పరిధిలో పేద కుటుంబాలకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. 2018 నుంచి ఇప్పటి వరకు 55 మంది రైతులు మృతి చెందగా వారి కుటుంబాలకు రూ. 25.25 కోట్లు పరిహారాన్ని అందజేశారు. రైతువేదికలు, పల్లెప్రకృతి వనాలు, కొత్త జీపీ భవనాలు, శ్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, పంట కల్లాలను అందుబాటులోకి తెచ్చారు. కొత్త మండలాలకు కొత్త పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. చరిత్రలో నిలిచి పోయేలా 55 వేల మంది పోడు రైతులకు పట్టాలు ఇచ్చారు.

### కొత్తగూడెంలో వైద్య విప్లవం

ప్రభుత్వం జిల్లాకు మెడికల్ కాలేజీతో పాటు నర్సింగ్ కాలేజీని మంజూరు చేసింది. కొత్తగూడెం ఏరియా దవాఖానను జిల్లా ఆసుపత్రిగా మార్చింది. రామవరంలో వందపడకలతో మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. కొత్తగూడెంలో డయాలసిస్ కేంద్రాన్ని నెలకొల్పడంతో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఊరటనిస్తున్నది.

### బీఆర్‌ఎస్‌కు జై కొడుతున్న ప్రజలు

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ వనమా వెంకటేశ్వరరావు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మూడు మండలాల జడ్పీటీసీలు, నాలుగు మండలాల ఎంపీపీలు, సర్పంచ్‌లు, జడ్పీ చైర్మన్ కూడా బీఆర్‌ఎస్ వారే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్ష పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారు. దీంతో బీఆర్‌ఎస్ గ్రాఫ్ భారీగా పెరిగిపోయింది. నల్లనేలపై మరోమారు గులాబీ జెండా రెపరెపలాడనున్నది.

**ఏరియల్ వ్యూ: కొత్తగూడెం**



కొత్తగూడెంలో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీ




## సోలార్ నీడలో.. సైకిల్ సవారీ

*హైదరాబాద్ విశ్వనగరం దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి.. పారిశ్రామిక, పర్యాటక, ఐటీ, వ్యవసాయం, సంక్షేమం, విద్య, వైద్యం వంటి ప్రాధాన్య రంగాలకు బీఆర్‌ఎస్ సర్కారు పెద్దపీట వేస్తున్నది. ప్రధానంగా ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ వినూత్న కార్యక్రమాలు చేపట్టింది. అందులో భాగంగా నార్సింగి వద్ద సోలార్ సైకిల్ ట్రాక్‌ను ఏర్పాటు చేసింది. నానక్‌రామ్‌గూడ, కోకాపేట పరిసర ప్రాంతాల్లో నివసించే ఐటీ ఉద్యోగులతో పాటు సామాన్య ప్రజలు ఇక్కడకు వచ్చి సైకిల్ తొక్కుతూ ఆనందపడుతున్నారు.*

# మళ్లీ బకరాలయ్యాం

'రాత్ గయి బాత్ గయి' అన్నట్టు ఉన్నది తెలంగాణ కాంగ్రెస్ పెద్ద లీడర్ల యవ్వారం. ఈసారి పారాచూట్ లీడర్లకు టికెట్లు ఇచ్చేది లేదని, పార్టీ కోసం కష్టపడ్డోళ్లకే టికెట్లు ఇస్తమని హస్తం పార్టీ నేతలు పెద్ద పెద్ద మాటలు చెప్పిన్రు. తీరా చూస్తే ప్రకటించిన వంద టికెట్లల్ల దగ్గర దగ్గర 30కి పైన టికెట్లు పారాచూట్ లీడర్లకే అప్పజెప్పిన్రు. క్యాండేట్ల లిస్టులు చూసి టికెట్లపై ఆశలు పెట్టుకున్న ఒరిజినల్ కాంగ్రెస్ లీడర్లకు కరెంట్ షాక్ కొట్టినంత పనయ్యింది. నిజంగనే ఈసారి పార్టీకి పని చేసినోళ్లకే టికెట్లు ఇస్తరని చాలామంది లీడర్లు ఆశలు పెట్టుకున్నరు. టికెట్ల కోసం దరఖాస్తులు చేసుకొమ్మని పిలువంగానే ఫుల్ ఖుషీ అయ్యిన్రు. ఖద్దరు బట్టలకు గంజేసుకొని, కార్లలో జనాలను ఎక్కించుకొని గాంధీ భవన్‌కు క్యూ కట్టిన్రు. ఓసీ లీడర్లు రూ. 50 వేలు, బీసీ లీడర్లు రూ. 25 వేలు కట్టి మరీ దరఖాస్తు చేసుకున్నరు. పాపం చోటా మోటా లీడర్లు కూడా అప్పోసప్పో చేసి టికెట్లకు అప్లికేషన్లు ఇచ్చిన్రు. అందుకే 119 నియోజకవర్గాలకు 1020 దరఖాస్తులు వచ్చినయ్. ఈ దరఖాస్తులన్నీ చెత్తబుట్టలో పడేసింది కాంగ్రెస్ పార్టీ. నిన్నియ్యాల్ల చేరిన లీడర్లకు టికెట్లు ఇచ్చింది. పాపం పార్టీ మాటలు నమ్మి టికెట్లపై ఆశలు పెట్టుకున్నోల్లు ఆగమయ్యిన్రు. ఈయింత దానికి దరఖాస్తులు ఎందుకు అడిగిన్రు ? పైసలెందుకు తీసుకున్నరు ? అని అగ్గి మీద గుగ్గిలం అయితున్నరు. మా పైసలు మాకు ఇస్తారా, అవి గిట్ల అటేనా అని ఒకరికి ఒకరు ఫోన్లు చేసుకుంటున్నరట. 'అయినా తప్పంతా మాదే. కాంగ్రెస్ గురించి తెలిసి గిట్ల పైసల్ కట్టి దరఖాస్తులు పెట్టుకొని బకరాలమయినం' అని బాధపడిపోతున్నరు.



... సందీప్ రెడ్డి

## షహర్ కీ బాత్

### దళిత బాంధవుడు..



దళితుల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపట్టారు. కేవలం ఆర్థిక, సామాజిక రంగాల్లోనే కాకుండా ప్రజల ఆత్మగౌరవం, ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు కూడా తెలంగాణ ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టింది. దళితులకు మూడు ఎకరాలు, కల్యాణలక్ష్మి, రెసిడెన్షియల్ కాలేజీలు, దళిత బంధు, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ మొదలైన పథకాలను దళితుల కోసం కేసీఆర్ ప్రవేశపెట్టారు. 'ఎస్సీ, ఎస్టీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ యాక్ట్ 2017' తీసుకువచ్చారు. దళితుల అభ్యున్నతికి కృషి చేస్తున్న సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ కోసం 26 కోట్ల రూపాయల ఖర్చుతో అద్భుతమైన భవనాన్ని నిర్మించింది. సీడీఎస్ ఒకప్పుడు ఉద్యమాలు, మరికొన్ని అంశాలపై అధ్యయనం చేసేది. ఇప్పుడు విద్యార్థులు, యువకులకు వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తున్నది.

- మల్లేపల్లి లక్ష్మయ్య
సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ వ్యవస్థాపకులు, హైదరాబాద్